మెదక్ ప్రజలంతా బీఆర్ఎస్ వైపే..

- అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- అసత్య ప్రచారాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్
- రైతులు పాలిట శాపంగా మారిన రుణమాఫీ ప్రకటన
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేటలో గ్రామస్తులతో మాట్లాడుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట, మే10: రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌దేనని, ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నిజాంపేటలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం నిజాంపేటకు చెందిన 10 మంది యువకులు ఇతర పార్టీల నుంచి మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నిజాంపేట, రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్లు బాపురెడ్డి, చంద్రం, ఏఎంసీ డైరెక్టర్ రవీందర్, ఎంపీటీసీ లహరి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిష్టారెడ్డి, మాజీ ఎంపీపీ సంపత్, నిజాంపేట, రాంపూర్, నందిగామ అధ్యక్షుడు నాగరాజు, యాదగిరి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు అనూష, సంగుస్వామి, తిర్మల్‌గౌడ్, లక్ష్మీనర్సింలు, మహేశ్, రాము లు, అబ్దుల్‌ఆజీజ్, తిరుమల్, చంద్ర య్య, వెంకటస్వామి, రంజిత్‌గౌడ్, యా దగిరి, నగేశ్ ప్రశాంత్, ముస్తాఫా ఉన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లకు తగిన బుద్ధి చెప్పాలి

మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతా శేఖర్‌గౌడ్



గౌతోజిగూడెంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న హేమలతాశేఖర్‌గౌడ్

మనోహరాబాద్, మే 10: దశాబ్దాలపాటు అధికారంలో ఉండి తెలంగాణను ఆగం చేసిన కాంగ్రెస్, బీజేపీలకు ఎంపీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్ మండలం గౌతోజిగూడెంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధి కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ప్రచారం చేశారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ పంచమి రేణుకుమార్, నాయకులు సత్యనారాయణ, వెంకటేశ్, నగేశ్, ఆనంద్ ఉన్నారు.

తండాల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

మాడాపూర్ తండాలో ప్రచారం చేస్తున్న ఓయూ జాక్ చైర్మన్, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కరాటే రాజునాయక్

నర్సాపూర్, మే 10: రాష్ట్రంలో గిరిజన తండాలు కేసీఆర్‌తోనే అభివృద్ధి చెందుతాయని ఓయూ జాక్ చైర్మన్, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కరాటే రాజునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మాడాపూర్ తండాలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బాబ్యా నాయక్, మాజీ సర్పంచ్ ఉమ్లానాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజారా, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్, ఉమ్మడి జిల్లా గిరిజన విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పూల్‌సింగ్ నాయక్, జీవీఎస్ రాష్ట్ర కార్యదర్శి రోహిత్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రెఖ్యానాయక్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

పాపన్నపేట, మే 10: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన పాపన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రేశబోయిన నాగరాజు హైదరాబాద్‌లో ఉంటున్నాడు. గురువారం అర్ధ రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆయన ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో నుంచి 30 తులాల వెండి వస్తువులు, 43 అంగుళాల ఎల్‌ఈడీ టీవీని ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటి సమీపంలో ఉన్న వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఓటరు చైతన్యం పాట సీడీ ఆవిష్కరణ

విశ్వేశ్వర్‌రావును సన్మానిస్తున్న సభ్యులు

రామాయంపేట, మే10: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, దాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు శంకర్‌దయాల్‌చారి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామాయంపేటలోని ప్రెస్‌క్లబ్‌లో మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన విద్యావంతుడు, పాటల రచయిత, ఓటరు చైతన్యం పాటను పాడిన విశ్వేశ్వర్‌రావు సీడీని ఆవిష్కరించారు. అనంతరం విశ్వేశ్వర్‌రావును రెడ్‌క్రాస్ సొసైటీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్యదీప్‌శర్మ, గాయని శర్వాణి, దేమె యాదగిరి, దామోదర్‌రావు, వంగరి కైలాస్, శ్రీధర్, సత్యనారాయణ, శేఖర్, సత్యం, హన్మకొండ శ్రీకాంత్‌శర్మ, జీడి తిరుపతి పాల్గొన్నారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్ : వరంగల్ రీజనల్ ఆఫీస్ : సిద్దిపేట

వేలం అమ్మకం ప్రకటన (బంగారం)

దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, వారు తమ రుణ ఖాతాలలో బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపబడినవి. అందువల్ల **24-05-2024**న లేదా ఆలోగా బకాయి మొత్తాలు మరియు ఇతర ఛార్జీలు చెల్లించి తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా వారు కోరబడుతున్నారు. విఫలమైనచో సదరు సెక్యూరిటీలు **24-05-2024**న **సా. 4.00** గం.**ల** లేదా తరువాత ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ పూర్తి విచక్షణ మేరకు తదుపరి నోటీసు లేకుండా **సంబంధిత శాఖల** పద్ద బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

క్ర.సం.	బంగారం రుణ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు & చిరునామా	బంగారం గ్రాములలో	శాఖ పేరు
1.	73200308232	**శ్రీ తిప్పన బోయిన రాజు, తండ్రి నారాయణ** ఇం.నెం. 1-109, నార్సింగి గ్రామం & మండలం, మెదక్ జిల్లా-502248.	12.78	నార్సింగి - 8190
2.	73200487436	**శ్రీమతి బుచ్చెల్లి శ్రావణి భర్త స్వామి,** ఇం.నెం. 1-64, వీరారెడ్డిపల్లి గ్రామం, మిర్‌దొడ్డి మండలం, సిద్దిపేట్ జిల్లా-502102	30.00	నార్సింగి - 8190

తేది:10-05-2024, ప్రదేశం: సిద్దిపేట్. సం/- రీజనల్ మేనేజర్, APGVB, సిద్దిపేట్ రీజియన్

ముస్లిం మైనార్టీలకు బీఆర్ఎస్ పెద్దపీట

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

నర్సాపూర్, మే 10: బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేశారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల మదీనా మసీదు, పోస్టాఫీస్ సమీపంలోని జామియా మసీదు వద్ద ఎమ్మెల్యే ముస్లింలతో మాట్లాడి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో ముస్లింల సంక్షేమం కోసం మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, కౌన్సిలర్ రామ్‌చందర్, నాయకులు షేక్ హుస్సేన్, సూరారం నర్సింహులు, ఆంజనేయులుగౌడ్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

మండలంలోని పెద్దచింతకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుర్రాల మల్లేశ్, ధనుంజయ్, కె.రామకృష్ణ ఎమ్మెల్యే సునీతాల క్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలకు విసిగిపోయి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై నమ్మకంతో బీఆర్ఎస్‌లోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో పెద్దచింతకుంట మాజీ సర్పంచ్ శివకుమార్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగరావు, నాయకులు మాణయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.



వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో తీవ్ర కష్టాలు

- ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి
- బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తరపున ఇంటింటి ప్రచారం

మెదక్, మే 10 (నమస్తే తెలంగాణ): ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హవేళీఘనపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో సుభాష్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చి ఎగ్గొట్టిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని దేవుళ్ల మీద ఒట్టు పెట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ఎందుకు సవాల్ చేయడం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ఢిల్లీ చుట్టూ తిరుగుతారు తప్ప తెలంగాణకు మేలు చేయరన్నారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచులు సాయిలు, సాయాగౌడ్, యామిరెడ్డి, కిషన్ నాయక్, ఎంపీటీసీ జ్యోతి సిద్దిరెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నార్సింగిలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు

చేగుంట మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్డుషోలో పెద్దఎత్తున పాల్గొన్న ప్రజలు

చేగుంటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రజలకు అభివాదం చేస్తున్న వెంకట్రామిరెడ్డి

నార్సింగి మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి

- రఘునందన్‌రావుకు ఓటేస్తే బురుదలో వేసినట్లే
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మంచి మనిషి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి
- సేవ చేయడానికే మీ ముందుకొస్తున్న
- బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

గ్యారెంటీలను గాలికి వదిలిన కాంగ్రెస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

చేగుంట, మే 10: గ్యారెంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత గాలికి వదిలేసిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నార్సింగిలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి దుబ్బాక ఎమ్మెల్యే మద్దతుగా చేగుంట, నార్సింగి మండలాల్లో రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ ఎంపీ గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని, నెలకు 4వేల పింఛన్, కల్యాణలక్ష్మి తులం బంగారం ఇస్తానని ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలవుతున్నాయన్నారు. ఎడ్లు, బండ్లు, నెలకు రెండు వేల జీవన భృతి, ఉచిత వైద్యం చేస్తానని మాయమాటలు చెప్పి మోసం చేసిన రఘునందన్‌రావును దుబ్బాక ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. మెదక్ గడ్డ మీద గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందన్నారు. తాను ఎంపీగా రెండుసార్లు గెలిపించారని, తాను మెదక్ కోసం ఎంతో అభివృద్ధి చేశానన్నారు. మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్ ద్వారా సాగునీళ్లు తెచ్చుకున్నామని, తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. దుబ్బాక అభివృద్ధిలో వెంకట్రామిరెడ్డి కీలక పాత్ర పోషిస్తారన్నారు.

మాయగాళ్లను దుబ్బాక ప్రజలు నమ్మరు

ప్రజా క్షేత్రంలో గెలిచే సత్తాలేకనే తనపై బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు దుష్ప్రచారం చేస్తున్నాడని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ పి.వెంకట్రామిరెడ్డి మండిపడ్డారు. కలెక్టర్‌గా తన పనితీరు ప్రజలకు తెలుసని, ఓర్వలేని రఘునందన్ కేంద్రంలో వారి ప్రభుత్వం ఉందనే ఉద్దేశంతో తనపై బురుద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాయమాటలు చెప్పేవాళ్లను దుబ్బాక ప్రజలు నమ్మబోరని, వాస్తవాలు చెప్పే వారికే పట్టం కట్టాలని వెంకట్రామిరెడ్డి కోరారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో నార్సింగి మండల కేంద్రంలోని వివిధ పార్టీలకు చెందినవారు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ వార్డు సభ్యురాలు నల్లపోచమ్మ, కాట్లే సిద్దిరాములు, ఆర్ఎస్ శ్రీనివాస్ తదితరుల పార్టీలో చేరారు. కార్యక్రమంలో నార్సింగి పార్టీ మండల అధ్యక్షుడు మైలరాం బాబు, ఎంపీపీ చిందం సబీతరవీందర్, జడ్పీటీసీ బాణపురం క్రిష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ దొబ్బల సుజాతాశంకర్, ఎంపీటీసీ ఆకుల సుజాతామల్లేశంగౌడ్,పట్టణశాఖ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు శ్రీపతిరావ్, మల్లేశంగౌడ్, సుధీర్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

చేగుంటలో బీఆర్ఎస్ భారీ రోడ్డు షో

చేగుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా శుక్రవారం బీఆర్ఎస్ రోడ్డుషోను నిర్వహించారు. బస్టాండ్ నుంచి గాంధీ చౌరస్తా వరుకు భారీ ర్యాలీతో తరలివచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కోరారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కౌడిపల్లిలో బీఆర్ఎస్ యువనాయకుల ప్రచారం

రామాయంపేట కేసీఆర్ కాలనీలో విస్తృత ప్రచారం

శివ్వంపేట దొంతిలో ఉపాధి కూలీలతో ఎంపీపీ



మనోహరాబాద్ మండలం కూచారంలో ప్రచారం

ఘనంగా బసవేశ్వర జయంతి

కలెక్టరేట్‌లో బసవేశ్వర జయంతిలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్‌రాజ్

అభ్యుదయవాది బసవేశ్వరుడు
- కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, మే 10 (నమస్తే తెలంగాణ): సమాజంలో కుల, లింగ వ్యవస్థ, వర్ణ బేధాలను వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు అని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అక్షయతృతీయ సందర్భంగా జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుని చిత్ర పటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ శాఖ అధికారి నాగరాజ్ గౌడ్, సిబ్బంది శ్రీనివాస్, లవన్, భానుప్రకాశ్, సిద్దిరాములు, చైత్రా, వసతి గృహ సంక్షేమ అధికారులు మనోహర్, సుధాకర్ రెడ్డి, ప్రణయ్, మహేందర్‌రెడ్డి, నవీన్, ఉమా పాల్గొన్నారు.

టేక్మాల్‌లో..

టేక్మాల్, మే10: బసవేశ్వర జయంతిని లింగాయత్ కుటుంబ సభ్యులు తహసీల్ కార్యాలయం ఎదుట బసవేశ్వర విగ్రహానికి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ సుప్రజా భాస్కర్, నాయకులు భక్తుల వరలక్ష్మీ వీరప్ప,పట్లోళ్ల మల్లిక అశోక్, నవీన్ గుప్తా, రాజు, దుర్గాప్రసాద్ ఉన్నారు.

ఈవీఎంల భద్రత పోలీసుల బాధ్యత

ఎన్నికల పరిశీలకుడు డాక్టర్ రామేశ్వర్ సింగ్

మెదక్ అర్బన్, మే 10: ఈవీఎంల భద్రత పోలీసుల బాధ్యత అని ఎస్పీ బాలస్వామి అన్నారు. శుక్రవారం ఎంపీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్ల వద్ద ఎన్నికల నిర్వహణ, విధులు, పోలింగ్ సమయంపై పోలీస్ సిబ్బందికి, కేంద్ర బలగాలకు అవగాహన కల్పించారు. మే 13న ఉదయం 7 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

పోలింగ్ సామగ్రి పరిశీలన

మెదక్, మే 10 (నమస్తే తెలంగాణ): మెదక్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు సామగ్రిని సరిచూసుకుని పంపిణీ చేయాలన్నారు. పోలింగుకు ఒకరోజు ముందు పోలింగ్ సామగ్రిని పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఆర్ఓ, ఆర్డీవో రమాదేవి, మెదక్ తహసీల్దార్ కె.శ్రీనివాస్, హవేలీ ఘనపూర్ తహసీల్దార్ నారాయణ పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లలో పోలీస్ అబ్జర్వర్ పరిశీలన

మెదక్ అర్బన్, మే 10: జిల్లాలోని పోలింగ్ స్టేషన్లను చెక్ పోస్టులను శుక్రవారం అక్కడి పరిస్థితులను దృష్టా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటి అనుమానాస్పద అంశమైన తమ దృష్టికి వస్తే క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

పాపన్నపేట, మే 10: ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు లోను కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్ సూచించారు. శుక్రవారం పాపన్నపేట ఎస్సై నరేశ్‌తో కలిసి మండలంలోని కొత్తపల్లి, యూసూఫ్‌పేట, పాపన్నపేట ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండలంలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గురించి ఆరా తీశారు.

పోలింగ్ సజావుగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ , మే 10 (నమస్తే తెలంగాణ): సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు ఏర్పాట్లపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్‌రాజ్, డీఆర్వో పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు నేటితో ముగుస్తుందని, ఎంపీ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్లను ఎక్స్‌ఛేంజ్ చేసుకుని, మే 12, 2024 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్, నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్ట్ అందజేయాలన్నారు. పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం నిషేధమన్నారు. ప్రచార గడువు ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్, సివిజిల్ యాప్ ద్వారా అధికంగా ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉందని, వీటిని సమర్థవంతంగా సకాలంలో పరిష్కరించేందుకు అవసరమైన మేర బృందాలు సన్నద్ధం చేయాలని అన్నారు.

ఉన్నతమైన ఆశయాలు కలిగి ఉండాలి: ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ బాలస్వామి

మెదక్ అర్బన్, మే 10: విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలు కలిగి ఉండాలని ఎస్పీ డాక్టర్ బాలస్వామి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్యువల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సమాజంలోని సకల వివక్షకు మూలం అవిద్య, అజ్ఞానం అన్నారు. విద్యాభ్యాస సమయంలో చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఎట్లాగైనా కష్టపడి చదువుకోవాలని, విద్యావంతులైతే సమాజ గమనం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

హ్యాకథాన్‌లో బీవీఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు అవార్డు అందజేస్తున్న డాక్టర్ టెస్సీ థామస్

నర్సాపూర్, మే 10: నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ఐటీ విద్యార్థులు ఎల్‌అండ్‌టీ టెక్నాలజీ సర్వీసెస్ బహిరంగ ఆవిష్కరణ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. రూ.పది లక్షల బహుమతిని విద్యార్థులు గెలుపొందా రు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంజ య్ దూబే మాట్లాడుతూ బీవీఆర్ఐటీలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్ చదవుతున్న విద్యార్థులు ఎల్‌అండ్‌టీ టెక్నాలజీ సర్వీసెస్ అతిపెద్ద ఇంజినీరింగ్ హ్యాకథాన్ బహిరంగ ఆవిష్కరణ పోటీ (2024) బెంగళూరులో గురువారం నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో మొదటి స్థానం తోపాటు రూ.పది లక్షల నగదు, ప్రత్యేక జ్యూరీ అవార్డు లభించిందని తెలిపారు. అవార్డును దేశ క్షిపణి మహిళగా ప్రసిద్ధి చెందిన డా.టెస్సీ థామస్, అభిషేక్ సిన్హా ఎల్‌అండ్‌టీ టెక్నాలజీ సర్వీసెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ద్వారా అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ఈసీఈ హెచ్‌వోడీ సంజీవ రెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ హెచ్‌వోడీ డా.ఎస్.కృష్ణారావు, డీజీఎం కాంతారావు, మేనేజర్లు బాబిరాజు, అశోక్‌రెడ్డి అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630, 9989554915.
NT-5278

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్ర